# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్రలోని శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు, సూచనలకు ధన్యవాదములు. 'ముఖచిత్రము గురించి మూడు ముక్కలు' అనే శీర్షిక పేరు మీకందరికీ నచ్చినందుకు ఆనందిస్తున్నాము. సంఘమిత్ర కార్యవర్గ సభ్యుడు, శ్రీనివాస రామానుజన్ మేథమేటిక్స్ క్లబ్ నిర్వాహకుడు అయినాపురపు శ్రీనివాసరావు గారి భారతదేశపర్యటన (సుడిగాలి పర్యటన) విశేషములు ఈ సంచికలో కొన్ని వచ్చే సంచికలో కొన్ని అందజేస్తున్నాము. ఐదు వారముల అతని పర్యటనలో ఆయన నిర్వహించిన కార్యక్రమములు, దానికి వచ్చిన స్పందన, కొన్ని ఆయన మాటలలో, మరికొన్ని ఆయన కార్యక్రమములకు హాజరైన ప్రేక్షకుల మాటలలో వినవచ్చు. ఇక మీ వంతుగా - మీ రచనలను మాకు పంపి, మీకున్న విజ్ఞానమును నలుగురితో పంచుకోడానికి సంఘమిత్ర 'వేదిక'ను ఉపయోగించుకోమని మనవి. దయచేసి మీరు పంపదలచుకొన్న విషయములను susri@sanghamitra.org కి E-mail ద్వారా పంపమని కోరుతున్నాము.

సంక్రాంతి సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈసారి సమాధానములు పంపినవారు ఎక్కువే అయినా, సరియైన సమాధానములు పంపినవారు చాలా తక్కువ. పదచదరంగం సమాధానములు పంపిన వారిలో తప్పులు లేకుండా పంపినవారు ఇద్దరికీ బహుమతిని ప్రకటించడం జరిగింది. గమనించే ఉంటారు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు జూన్ 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. పద'చదరంగం' విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor,
Sanghamitra,
12450 Lyric Ct.,
Saint Louis,
MO 63146.

Phone : (314) 878-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com